ప్యూరిఫైడ్ ప్లాంట్ ఏర్పాటు

ఎల్లారెడ్డిపేట, జూన్ 20: సింగారం ప్రాథమిక పాఠశాల విద్యార్థుల కోసం అదే గ్రామానికి చెందిన హెల్పింగ్ హ్యాండ్స్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు గురువారం చేశారు. రూ.20 వేల విలువైన ప్లాంటును ఎంపీడీవో సత్తయ్య చేతుల మీదుగా ప్రారంభించారు. ఇక్కడ ఎంపీటీసీ సింగారపు మధు, మాజీ సర్పంచ్ మంగోలి నర్సాగౌడ్, సొసైటీ సభ్యులు గొల్లపల్లి సురేశ్, సింగారం దేవరాజు, నాగారాజు, తదితరులున్నారు.

WANTED TEACHERS
We require Teachers to teach 8th, 9th & 10th Classes **Hindi.** Attractive salary will be offer for right candidate.
Vishwa Bharathi High School
NTPC, RAMAGUNDAM
Cell: 998 998 9492

ప్రకటన
ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియపరచటం ఏమనగా నా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, వేములవాడ శాఖ గారు. శ్రీ ముడవాత్ రాజు, S/o వెంకటి, R/o. రోడ్డు తాండ, గోవిందరావుపేట తాండ, లచ్చపేట గ్రామం, కొనరావుపేట మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా గారికి వ్యాపార నిమిత్తం ఋణ సదుపాయం కల్పించుచున్నారు. ఇట్టి విషయములో తన యొక్క స్వంత ఆస్తి అయిన గూన ఇల్లు H.No. 7-102, మరియు దీని యొక్క ఖాళీస్థలం, మొత్తం విస్తీర్ణం 363.17 చ.గజాలు, రోడ్డు తాండ, గోవిందరావుపేట తాండ, లచ్చపేట గ్రామం, కొనరావుపేట మండల, రాజన్న సిరిసిల్ల జిల్లాలో గల దానిని నా క్లయింట్‌కు పై ఋణ విషయములో తనఖాగా పెట్టి పై ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు అప్పగించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపనలు కానీ వ్యాజములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన 5 దినముల లోగా తగు దస్తావేజులతో నా కార్యాలయమునకు వచ్చి సంప్రదించగలరు. లేనిచో ఎవరికి అభ్యంతరాలు లేవని ధృవీకరించబడును.
తేది: 20-06-2024 స్థలము: సిరిసిల్ల.
ఇట్లు: Sd/- సి.హెచ్. మహేశ్ గౌడ్
న్యాయవాది బి.ఎస్సి., ఎల్.ఎల్.బి.,
సిద్దార్థనగర్, సిరిసిల్ల, జి॥ రాజన్న సిరిసిల్ల.

ప్రకటన
ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియపరచటం ఏమనగా నా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, వేములవాడ శాఖ గారు. శ్రీ బత్తుల బాల్‌లక్ష్మి @ బాలలక్ష్మి, W/o బత్తుల చంద్రయ్య, R/o. నారాయణపూర్ గ్రామం, ఎల్లారెడ్డిపేట మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా గారికి వ్యాపార నిమిత్తం ఋణ సదుపాయం కల్పించుచున్నారు. ఇట్టి విషయములో తన యొక్క స్వంత ఆస్తి అయిన ఖాళీస్థలం దీని యొక్క ప్లాట్ నెంబరు 22, దీని యొక్క విస్తీర్ణం 150.00 చ.గజాలు, దీని యొక్క సర్వే నెంబరు 24/A,B మరియు 25, అంబేద్కర్‌నగర్ లేఔట్సైడు, ఎల్లారెడ్డిపేట పట్టణం మరియు మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లాలో గల దానిని నా క్లయింట్‌కు పై ఋణ విషయములో తనఖాగా పెట్టి పై ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు అప్పగించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపనలు కానీ వ్యాజములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన 5 దినముల లోగా తగు దస్తావేజులతో నా కార్యాలయమునకు వచ్చి సంప్రదించగలరు. లేనిచో ఎవరికి అభ్యంతరాలు లేవని ధృవీకరించబడును.
తేది: 20-06-2024 స్థలము: సిరిసిల్ల.
ఇట్లు: Sd/- సి.హెచ్. మహేశ్ గౌడ్
న్యాయవాది బి.ఎస్సి., ఎల్.ఎల్.బి.,
సిద్దార్థనగర్, సిరిసిల్ల, జి॥ రాజన్న సిరిసిల్ల.

నమస్తే తెలంగాణ CLASSIFIED
EDUCATION
★రెగ్యులర్ & డిస్టెన్స్ అడ్మిషన్స్: డిగ్రీ, PG, B.Tech., Diploma, D-ఫార్మసీ, B-ఫార్మసీ, D.Ed., B.Ed., B.P.Ed., MBA, MCA, B.Sc (Agri), B.Sc (నర్సింగ్), GNM. *4 నెలల్లో పరీక్షలు. 8866977112, 339.
NT-333727

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

ఊరించి.. ఉసూరుమనిపించి

- మృగశిరకు పలుకరించి మాయమైన వానలు
- చినుకు రాలక రైతన్న చింత
- వర్షాలు లేక మొలకెత్తని పత్తి విత్తనాలు
- ఆకాశం వైపు అన్నదాతలు


నిజామాబాద్‌లో విత్తనాలు పెట్టేందుకు అచ్చుకొడుతున్న రైతు

కోనరావుపేట, జూన్ 20: మృగశిర కార్తె ప్రవేశించి తొలకరి ముందే పలుకరించడంతో అన్నదాతలు ఆనందపడ్డారు. ఈ ఏడాది నైరుతి రుతుపవనాలు ఆశాజనకంగా ఉన్నాయనే ఆశతో రైతులు సాగుకు సన్నద్ధమయ్యారు. ముందస్తుగా దుక్కులు దున్ని సిద్ధం చేసుకొని పెట్టుకున్నారు. అనంతరం ఆశించిన మేర వర్షపాతం నమోదు కాకపోవడంతో అన్నదాతలు ఆకాశం వైపు ఎదురుచూస్తున్నారు. వారం రోజుల నుంచి వరుణుడు దోబూచులాడుతున్నాడు. తెల్లారింది మొదలు ఉరుములు మెరుపులు తప్ప భారీ వర్షం కురవడం లేదు. రైతన్న ఆదిలోనే కొనుగోలు చేసి పత్తి విత్తనాలు విత్తారు. వర్షం ముఖం చాటేయడంతో అవి కాస్తా ఎండిపోతుండడంతో రైతన్న దిగులు చెందుతున్నాడు. చిన్నపాటి చినుకులతో నేలలో కొద్దిపాటి తేమకు పత్తి విత్తనాలు పగిలి మొక్క ఎదుగుదల నిలిచిపోతున్నది. రైతులు మరోసారి విత్తనాలు వేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

పెరిగిన విత్తన ధరలు

తొలకరి ముందగానే పలుకరించడంతో కొందరు రైతులు ముందుగానే పత్తి విత్తనాలు కొనుగోలు చేశారు. గతేడాది కంటే ఈసారి విత్తన ప్యాకెట్‌పై రూ.11 చొప్పున పెంచారు. దీంతో ప్యాకెట్ ధర రూ.864కు పెరిగింది. విత్తనాలు పోవడంతో మళ్లీ పెట్టుబడి పెడుతుండడంతో రైతులకు ఆర్థిక భారం పెరిగింది. జిల్లా వ్యాప్తంగా వర్షాల కోసం రైతులు పూజలు చేస్తున్నారు. గ్రామదేవతలైన మైసమ్మ, పోచమ్మ, ముత్యాలమ్మ, లక్ష్మీదేవితోపాటు ఆలయాల్లో వర్షాలు కురియాలని జలాభిషేకం చేస్తున్నారు. చిన్నారులు కప్పతల్లి ఆటలాడుతున్నారు.

స్పింక్లర్ల సాయంతో పత్తికి నీరు

ఈ ఏడాది వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని నాకున్న ఎకరంనర పొలంలో పత్తి విత్తనాలను వేశాను. రోజూ ఉరుములు, మెరుపులు రావడంతో భారీగా వర్షాలు పడతాయని అనుకున్నా. వారం కింద పెట్టిన పత్తి విత్తనాలు ఎండకు మాడిపోతాయని స్ప్రింక్లర్లు పెట్టి నీళ్లు పెడుతున్నా. ఎండలోనే కరెంటు వద్ద ఉంటూ మిరపనారుకు కూడా నీళ్లు పెడుతున్నా. కొంతమేర పత్తి విత్తనాలు మొలకెత్తాయి. వర్షం పడితేనే భూమి పూర్తిగా తడిసి మొలక పెరుతుంది.

-వాంకె మారుతి, యువ రైతు, మామిడిపల్లి

ఎనిమిదెకరాల్లో నష్టపోయిన..

ఈ సీజన్‌ల ముందుగానే పత్తి విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసిన. ట్రాక్టర్‌తో ఐదెకరాలతోపాటు మరో మూడెకరాలు కౌలు తీసుకుని దున్నిన. తొలకరికి ముందే సుమారు 24 పత్తి ప్యాకెట్లను తీసుకువచ్చి ఎనిమిది ఎకరాల్లో కూలీల సాయంతో వేసిన. వర్షం మురిపించి ముఖం చాటేయడంతో పత్తి మొలకెత్తే సమయంలో విత్తు పగిలిపోయింది. దీంతో ఇప్పటికే రూ.50 వేలు పెట్టుబడి పెట్టి నష్టపోయిన. వర్షాలు కురవకపోవడంతో ఆదిలోనే కష్టాలు పడాల్సి వస్తుంది. ఇప్పుడు మళ్లీ దుక్కి దున్ని పత్తి వేయాల్సి వస్తుంది. ఈ ఏడాది పెట్టుబడి భారం మీద పడింది.

-సొసాల రాజు, యువరైతు మంగళ్లపల్లె(కోనరావుపేట)

ఆందోళన చెందవద్దు

జిల్లాలో ఈ వానకాలం సీజన్ ప్రారంభమై 15 రోజులు గడిచింది. ఇప్పటివరకు మోస్తరు వాన కూడా పడలేదు. రైతులు ఆందోళన చెందవద్దు. జూలై వరకు పత్తి విత్తనాలు పెట్టవచ్చు. పత్తి విత్తనాలు విత్తిన రైతులు నష్టపోతే తిరిగి వర్షాలు సమృద్ధిగా కురిసిన తర్వాత మళ్లీ పెట్టవచ్చు. రైతులు తొందర పడకుండా వ్యవసాయ విస్తరణాధికారులు సూచనలు పాటించాలి.

-వెంకట్రావమ్మ, వ్యవసాయాధికారి, కోనరావుపేట

కంటైనర్ ఢీకొని బీడీ టేకేదార్ మృతి

మహేశ్ (ఫైల్)

ఎల్లారెడ్డిపేట, జూన్ 20: జంక్షన్ వద్ద మలుపులో వేగంగా వస్తున్న కంటైనర్‌ను గమనించక ఓ ద్విచక్ర వాహనదారుడు యూటర్న్ తీసుకోగా కంటైనర్ ఢీకొని అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రత్యక్ష సాక్షులు తెలిపిన ప్రకారం.. గొల్లపల్లికి చెందిన బీడీ టేకేదారు ఊరడి మహేశ్ (37) గురువారం తన ద్విచక్ర వాహనంపై వెళ్తూ గొల్లపల్లి కూడలి వద్ద అకస్మాత్తుగా యూటర్న్ చేయబోయాడు. కామారెడ్డి నుంచి సిరిసిల్ల వైపు వెళ్లే కంటైనర్ అప్పటికే వేగంగా ఉండి కంట్రోల్ కాకపోవడంతో వాహనాన్ని ఢీకొట్టింది. వెనుక పడిపోవడంతో కంటైనర్ టైర్ తలపై నుంచి వెళ్లగా మహేశ్ అక్కడికక్కడే మృతి చెందాడు. వెంటనే సీఐ శ్రీనివాస్ గౌడ్ ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు తీసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం తరలించారు.

ట్రాక్టర్ పైనుంచి పడి మల్టీపర్పస్ కార్మికుడి మృతి

పోచయ్య (ఫైల్)

వేములవాడ రూరల్, జూన్ 20: వేములవాడ రూరల్ మండలం నూకల మర్రి పంచాయతీలో మల్టీపర్పస్ కార్మికుడిగా పనిచేస్తున్న కొమ్ము పోచయ్య (60) ట్రాక్టర్ పైనుంచి పడి మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం నూకల మర్రి పంచాయతీలో ఐదు సంవత్సరాలుగా మల్టీపర్పస్ కార్మికుడి పనిచేస్తున్న పోచయ్య గురువారం చెత్తసేకరణ కోసం ట్రాక్టర్‌లో వెళ్లాడు. చెత్త సేకరణ అనంతరం డంప్ చేసే క్రమంలో ట్రాక్టర్ అదుపుతప్పి స్తంభాన్ని ఢీకొట్టే సమయంలో కిందపడి పోయాడు. దీంతో పోచయ్య తల భాగంలో తీవ్రగాయాలు కాగా వేములవాడకు తరలించి చికిత్స చేస్తుండగా మృతి చెందాడు. కుటుంబసభ్యులు తమకు పది లక్షల పరిహారం అందజేయాలని అధికారులను కోరగా ప్రభుత్వంతో మాట్లాడి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. కాగా పోలీసులు కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని డీపీవో వీరబుచ్చయ్య, తహసీల్దార్ సుజాతతో పాటు అధికారులు పరిశీలించారు. పోచయ్యకు భార్య లక్ష్మీ, ఇద్దరు పిల్లలున్నారు. కలెక్టర్ ఆదేశాలకు కుటుంబ సభ్యులకు తక్షణ సాయం కింద తహసీల్దార్ రూ.5 లక్షల చెక్కును అందజేశారు.

మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

కోనరావుపేట, జూన్ 20: మండల కేంద్రంలో ప్రధాన మంత్రి నరేంద్రమోడీ చిత్రపటానికి బీజేపీ నాయకులు గురువారం పాలాభిషేకం చేశారు. రైతులు పండించిన పంటలకు మద్దతు ధర పెంపుపై హర్షం వ్యక్తం చేస్తున్నట్లు వారు తెలిపారు. ఇక్కడ బీజేపీ మండలాధ్యక్షుడు గొట్టె రాంచంద్రం, నాయకులు గోపాడి సురేందర్‌రావు, తదితరులున్నారు.

ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

ఎల్లారెడ్డిపేట, జూన్ 20: పదిర అర్బన్ పార్క్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలయ్యాయి. పదిరకు చెందిన రేండ్ల దేవరాజు-కావ్య దంపతులు గురువారం కూతురుతో కలిసి సిరిసిల్ల నుంచి స్వగ్రామానికి బైక్‌పై వెళ్తున్నారు. ఈ క్రమంలో పదిర అర్బన్ పార్క్ వద్ద సిరిసిల్ల వైపు వెళ్తున్న ఓ యువకుడు వీరి బైక్‌ను ఢీకొట్టడంతో కావ్యకు తీవ్రగాయాలు కాగా దేవరాజుకు స్వల్ప గాయాలయ్యాయి. వారి వెనుక బైక్‌పై వస్తున్న గొల్లపల్లి యువకులు శ్రీమంత్, వంశీని సైతం సదరు యువకుడు ఢీకొట్టడంతో గాయాలయ్యాయి. క్షతగాత్రులను ఎల్లారెడ్డిపేటలో అశ్విని హాస్పిటల్‌కు చికిత్స నిమిత్తం తరలించారు.

సిరిసిల్ల రూరల్ : తంగళ్లపల్లిలో విద్యార్థినికి ఆల్బెండజోల్ మాత్రలు వేస్తున్న ఎంపీపీ మానస

చందుర్తి : మండల కేంద్రంలో విద్యార్థినికి మాత్రలు వేస్తున్న వైద్యాధికారి, పక్కన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

పిల్లలకు ఆల్బెండజోల్ పంపిణీ

చిన్నారులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, పక్కన జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ

సిరిసిల్ల రూరల్, జూన్ 20: జిల్లా వ్యాప్తంగా స్కూళ్లల్లో చిన్నారులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. ప్రతి ఒక్క విద్యార్థీ అల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలని తంగళ్లపల్లి ఎంపీపీ పడిగెల మానస అన్నారు. గురువారం తంగళ్లపల్లి మండల కేంద్రంలోని జడ్పీ హెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను అందించారు. కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ రజిత, వైద్యాధికారి స్నేహ, సిరిసిల్ల ప్యాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి, ఉపాధ్యాయులు శంకర్ నారాయణ, పడిగెల రాజు, ఆశ కార్యకర్తలు, వైద్య సిబ్బంది ఉన్నారు.

రుద్రంగి, జూన్ 20: మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో ఎంపీపీ గంగం స్వరూపారాణి, జడ్పీటీసీ గట్ల మీనయ్య, ఉపాధ్యాయులు, నాయకులతో కలిసి వైద్యాధికారులు చిన్నారులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో నటరాజ్, ప్రధానోపాధ్యాయులు సమ్మిరెడ్డి, నాయకులు గంగం మహేశ్, మంచె రాజేశం, కార్యదర్శి రాందాస్, ఉపాధ్యాయులు, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట, జూన్, 20: మండల ప్రాథమిక పాఠశాల (అంబేద్కర్ నగర్)లో చిన్నారులకు ఆల్బెండజోల్ మాత్రలను ఎంపీపీ పిల్లి రేణుక గురువారం పంపిణీ చేశారు. ఇక్కడ ఏఎన్ఎం భూలక్ష్మి, ఆశ కార్యకర్తలు కవిత, లత, రజిత తదితరులున్నారు.

గంభీరావుపేట, జూన్ 20: చిన్నారుల్లో నులిపురుగుల నివారణే లక్ష్యంగా వారి సంపూర్ణ ఆరోగ్యానికి ఆల్బెండజోల్ గోలీలు దోహదపడతాయని జడ్పీటీసీ కొమిరిశెట్టి విజయ అన్నారు. మండలంలోని గోరంటాల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గురువారం నులిపురుగు నివారణ మందుల పంపిణీని ప్రారంభించారు. ఇక్కడ ఎంపీటీసీ ఎర్రం అంజిరెడ్డి, ఉపాధ్యాయులు, సిబ్బంది, ఆశ కార్యకర్తలున్నారు.

కోనరావుపేట, జూన్ 20: మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో నులిపురుగుల మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని ఎంపీపీ ఎదురుగట్ల చంద్రయ్యగౌడ్ ప్రారంభించారు. అలాగే కొలనూర్‌లోని అంగన్ వాడీ కేంద్రంలో చిన్నారులకు అంగన్‌వాడీ టీచర్ మల్లీశ్వరి ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. సీహెచ్‌వో బాలచంద్రం తదితరులున్నారు.

ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మిద్దాం

- జడ్పీ చైర్‌పర్సన్ అరుణ
- విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ

తెలంగాణ చౌక్, జూలై 20: నులిపురుగులను నిర్మూలించి ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మిద్దామని జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ అన్నారు. జిల్లా కేంద్రంలోని గీతానగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గురువారం ప్రపంప నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఆల్బెండజోల్ మాత్రలను మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళతో కలిసి పంపిణీ చేశారు. ఇక్కడ డీఈవో రమేశ్‌కుమార్, హెచ్ఎం సుభాష్, ఉపాధ్యాయులున్నారు.

గంభీరావుపేట : గోరంటాలలో చిన్నారులకు మందులు అందిస్తున్న జడ్పీటీసీ, సిబ్బంది

మాత్రలను అందజేశారు. ఆయన మాట్లాడుతూ, విద్యార్థులందరికీ విధిగా ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేయాలన్నారు. అనంతరం పాఠశాలలోని తరగతి గదులు, క్రీడా మైదానం, వంటలను పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయించాలని అధికారులను ఆదేశించారు. సీజనల్ వ్యాధులు కాకుండా ప్రజలకు అవగాహన కలిపించాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, మండల వైద్యాధికారి సంపత్ కుమార్, ఎంపీడీవో ప్రదీప్ కుమార్ ఉన్నారు.

ఇల్లంతకుంట, జూన్ 20 : మండల కేంద్రంతోపాటు అన్ని గ్రామాల్లో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. వంతడపులలోని ప్రభుత్వ పాఠశాలలో వైస్ ఎంపీపీ సుధగోని శ్రీనాథ్ గౌడ్, మండల కేంద్రంలో ఎంపీటీసీ ఒగ్గు నర్సయ్య విద్యార్థులకు మాత్రలను వేశారు.

చందుర్తి, జూన్ 20 : మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో బాలికలకు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా గురువారం

రుద్రంగి : ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ, జడ్పీటీసీ, వైద్యాధికారులు, సిబ్బంది

కోనరావుపేట : మోడల్ స్కూల్‌లో విద్యార్థులకు మాత్రలు వేస్తున్న ఎంపీపీ చంద్రయ్యగౌడ్

బోర్ మోటర్ ప్రారంభం

సిరిసిల్ల రూరల్, జూన్ 20: సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని మాలపల్లెలో గురువారం బోర్‌మోటర్‌ను కౌన్సిలర్ లింగంపల్లి సత్యనారాయణ ప్రారంభించారు. మాలపల్లెలోని పోచమ్మ ఆలయ ప్రాంగణంలో బోర్‌మోటర్‌ను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు వొజ్జల అగ్గిరాములు, జూపల్లి శ్రీనాథరావు,ఆదిపెల్లి దేవ గౌడ్, తదితరులున్నారు.

మాలపల్లెలో బోర్ మోటర్‌ను ప్రారంభిస్తున్న కౌన్సిలర్ సత్యనారాయణ

విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి

- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- వేములవాడ పట్టణంలోని పాఠశాలలో నులిపురుగు నివారణ మాత్రలు పంపిణీ

వేములవాడ పట్టణంలోని గురుకుల పాఠశాలలో చిన్నారులకు ఆల్బెండజోల్ మాత్రలు అందజేస్తున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

వేములవాడ, జూన్ 20: విద్యార్థులు అవకాశాలను అందిపుచ్చుకొని ఉన్నతస్థాయికి ఎదగాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. జాతీయ నులిపురుగు నివారణ దినోత్సవంలో భాగంగా వేములవాడ పట్టణంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలలో చిన్నారులకు ఆయన గురువారం ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేసి మాట్లాడారు. గురుకుల పాఠశాలలో నాణ్యమైన విద్య చిన్నారులకు అందుతుందన్నారు. పాఠశాలలో సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి సుమన్‌మోహన్‌రావు, ఆర్డీవో రాజేశ్వర్, మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేశ్, ప్రిన్సిపాల్ ప్రదీప, మున్సిపల్ కమిషనర్ అన్వేశ్, సీఐ వీరప్రసాద్, వైద్యాధికారులు నహిమ, దివ్యశ్రీ, లహరిక, ఫార్మసిస్ట్ గౌస్, ఉపాధ్యాయులు, విద్యార్థులున్నారు.

కలెక్టర్‌కు సెస్ పాలకవర్గం శుభాకాంక్షలు

కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న సెస్ చైర్మన్ పాలకవర్గ సభ్యులు

కలెక్టరేట్, జూన్ 20 : జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన సందీప్‌కుమార్ ఝాను సెస్ పాలకవర్గ సభ్యులు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. గురువారం కలెక్టరేట్‌లో కలెక్టర్‌కు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఇక్కడ సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, సెస్ డైరెక్టర్లున్నారు.

ప్రధాన న్యాయమూర్తిని కలిసిన కలెక్టర్

గాంధీ చౌక్, జూన్ 20: జిల్లా నూతన కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా గురువారం సాయంత్రం జిల్లా కోర్టు సముదాయంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎన్ ప్రేమలతను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. అనంతరం వారు పలు అంశాలపై చర్చించారు.

కలెక్టర్‌ను కలిసిన ప్రిన్సిపాల్

వేములవాడ రూరల్, జూన్ 20: కలెక్టర్ సందీప్ కుమార్ ఝాను గురువారం అగ్రహారం డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వడ్లూరి శ్రీనివాస్ మర్యాద పూర్వకంగా కలిశారు. అగ్రహారం కళాశాల ప్రగతి, ఐదు సంవత్సరాలుగా కళాశాలలో పెరుగుతున్న అడ్మిషన్లు, తదితర అంశాలను కలెక్టర్‌కు వివరించారు. కళాశాల అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఆయన వెంట కళాశాల అధ్యాపకులున్నారు.

జిల్లా ప్రధాన న్యాయమూర్తికి పుష్పగుచ్ఛం అందిస్తున్న కలెక్టర్

కలెక్టర్ సందీప్ కుమార్ ఝాకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న అగ్రహారం కళాశాల ప్రిన్సిపాల్

అనుమతి లేని పాఠశాలలపై చర్యలు

- డీఈవో రమేశ్ కుమార్

ముస్తాబాద్, జూన్ 20 : జిల్లాలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రైవేటు పాఠశాలపై చట్టపరమైన చర్యలు తప్పవని జిల్లా విద్యాశాఖాధికారి రమేశ్‌కుమార్ తెలిపారు. ముస్తాబాద్‌లో నిబంధనల ప్రకారం అనుమతులు లేవని స్థానికులు శ్రీవాణి ఇంగ్లిష్ మీడియం స్కూల్‌పై జిల్లా అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు గురువారం పాఠశాలకు మండల విద్యాశాఖాధికారి బన్నాజీ ఆదేశాల మేరకు మండల విద్యాశాఖ సిబ్బంది పాఠశాలకు నోటీసులు అందించినట్లు తెలిపారు. దీనిపై జిల్లా విద్యా శాఖాధికారిని వివరణ కోరగా ప్రభుత్వ అనుమతి లేని పాఠశాలలపై తనిఖీలు నిర్వహించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలోని ఎంఈవోలు ఆయా మండల పరిధిలోని అనుమతి లేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఆయా మండలాల విద్యాశాఖ అధికారులను ఆదేశించినట్లు ఆయన తెలిపారు.

అంగన్‌వాడీలో అన్నప్రాసన

మల్లారం అంగన్‌వాడీ కేంద్రంలో అన్నప్రాసనలో పాల్గొన్న చిన్నారులు

వేములవాడ రూరల్, జూన్ 20: వేములవాడ రూరల్ మండలం మల్లారం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం అన్నప్రాసన నిర్వహించినట్లు అంగన్‌వాడీ టీచర్ ఉమారాణి పేర్కొన్నారు. అలాగే నులిపురుగుల నివారణ మాత్రలను చిన్నారులకు వేశామని తెలిపారు. ఇక్కడ చిన్నారులు, తల్లి తండ్రులున్నారు.

స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేసిన యువకులు

బందనకల్ ప్రధాన రహదారిపై ప్రమాదాల నివారణకు స్పీడ్ బ్రేకర్ వద్ద యువకులు

ముస్తాబాద్ జూన్ 20 : మండలంలోని బందనకల్ ప్రధాన రహదారి బస్టాండ్ వద్ద సిద్దిపేట ముస్తాబాద్ ఆర్‌అండ్‌బీ రహదారిని కలిపే ముఖ్య కూడలిలో స్పీడ్‌బ్రేకర్స్ లేక పలువురు ప్రమాద బారిన పడ్డారు. అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదంటూ స్థానిక యువకులు బుధవారం రాత్రి సొంత ఖర్చులతో స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేశారు.

పెన్షన్లు మంజూరు చేయాలని ఆందోళన

ముస్తాబాద్, జూన్ 20 : మండలంలోని పోతుగల్‌లో బీజేపీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో అర్హులైన వృద్ధులు, బీడీ కార్మికులకు ఆసరా పెన్షన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం బస్టాండ్ ఆవరణలో ఆందోళన చేశారు. బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం మహిళలతో కలిసి మండల పరిషత్ వరకు వెళ్లి ఎంపీడీవో కార్యాలయంలో వినతి పత్రం అందించారు. ఇక్